క్లుప్తంగా

ఆటో బోల్తా.. ఇద్దరికి గాయాలు

కాశినాయన : మండల పరిధి జ్యోతిక్షేత్రంలోని కాశినాయన సమాధిని దర్శించుకుని తిరిగి వెళ్తుండగా ఆటో అదుపుతప్పి బోల్తాపడి ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. బద్వేలు కోటవీధికి చెందిన వారు కాశినాయన సమాధిని దర్శించుకుని తిరిగి వస్తున్నారు. ఆటో వేగంగా వస్తూ మలుపు వద్ద బోల్తాపడింది. వెంటనే స్థానికులు 108 వాహనానికి సమాచారం అందించడంతో వారిని పోరుమామిళ్ల ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లారు.

నివాళి



శంకర్ నారాయణ మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నేత రెడ్యం

చాపాడు : మండల పరిధిలోని పల్లవోలు గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకులు దోనాది సాగర్ చిన్నాన్న దోనాది శంకర్ నారాయణ(60) సోమవారం ఉదయం అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న వైఎస్సార్‌సీపీ నేత, ఏపీఎస్ ఆర్టీసీ మాజీ జోనల్ చైర్మన్ రెడ్యం వెంకటసుబ్బారెడ్డి, కేసీ కెనాల్ ప్రాజెక్ట్ వైస్ చైర్మన్ రెడ్యం చంద్రశేఖర్‌రెడ్డిలు పల్లవోలు గ్రామానికి వెళ్లి శంకర్ నారాయణ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

మైదుకూరు : తుపాను ప్రభావంతో పంటలు దెబ్బతిన్న రైతులను ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పోలిరెడ్డి భాస్కర్ కోరారు. సోమవారం మైదుకూరులో ఏపీ రైతు సంఘం నాయకులతో కలసి ఆయన విలేకరులతో మాట్లాడారు. రైతులకు పూర్తి స్థాయిలో నష్టపరిహారం అందించాలన్నారు. సమావేశంలో ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పెద్ద పుల్లయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు షావలి, ఏపీ రైతు సంఘం సభ్యులు గోశెట్టి రామమూర్తి, సుబ్బరాయుడు, ఓబులేసు పాల్గొన్నారు.

అందుబాటులో ఉండాలి

అట్లూరు : రైతులకు రైతు సేవా కేంద్ర సిబ్బంది అందుబాటులో ఉండాలని బద్వేలు వ్యవసాయ డివిజన్ సహాయ సంచాలకులు ఎం.నాగరాజు పేర్కొన్నారు. సోమవారం బద్వేలు పట్టణ పరిధిలోని రైతు సేవా కేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. ఇంటిగ్రేటెడ్ ల్యాబ్‌ను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ల్యాబ్, రైతు సేవా కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

రక్షణ కల్పించాలి

పోరుమామిళ్ల : బంగ్లాదేశ్‌లో హిందూ ఉపాధ్యాయులకు రక్షణ కల్పించాలని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు శెట్టెం చెన్నయ్య కోరారు. సోమవారం ఆయన మాట్లాడుతూ హిందూ ఉపాధ్యాయులను మత చాందసవాదులు బలవంతంగా రాజీనామా చేయించడం అమానుషమన్నారు. బంగ్లాదేశ్‌లో తాత్కాలిక ప్రభుత్వాన్ని నడుపుతున్న మహమ్మద్ యూనస్ దీనిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఉపాధ్యాయులు బాలరంగయ్య, కేశవ నారాయణరెడ్డి, రమణయ్య, సుబ్బారెడ్డి, గురుమూర్తి పాల్గొన్నారు.

వినాయక ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించాలి

ప్రొద్దుటూరు క్రైం : వినాయ చవితి ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని జమ్మలమడుగు ఆర్డీఓ శ్రీనివాస్ తెలిపారు. మున్సిపల్ సమావేశ మందిరంలో సోమవారం అన్ని శాఖల అధికారులతో వినాయకచవితి ఏర్పాట్లపై సమావేశం నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి, తహసీల్దార్ గంగయ్య, సీఐలు రామకృష్ణారెడ్డి, యుగంధర్, గోవిందరెడ్డి, బాలమద్దిలేటి, ఎస్ఐలు యోగీంద్ర, పీస్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నేత్రదానంపై అవగాహన

ప్రొద్దుటూరు క్రైం : నేత్రదానం చేయడంపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని కంటి వైద్య అధికారి కేజీ రఘురామిరెడ్డి తెలిపారు. నేత్రదాన పక్షోత్సవాల సందర్భంగా కడప జిల్లా అంధత్వ నివారణ సంఘం ఆధ్వర్యంలో సోమవారం పట్టణ ఆరోగ్య కేంద్రాల అధికారులు, సిబ్బందితో ఎన్‌జీఓ హోం నుంచి శివాలయం సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శివప్రసాద్‌రెడ్డి, ఆప్తాల్మిక్ ఆఫీసర్ తేజ, హెల్త్ ఎడ్యుకేటర్ శోభారాణి, ఎంపీహెచ్ఈఓ సుబ్బరాయుడు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

శివోహం సేవలు కొనసాగాలి

ప్రొద్దుటూరు : శివోహం సేవలు మరింత కాలం కొనసాగాలని సాయిశ్రీ హాస్పిటల్ వైద్యులు నిరంజన్‌రెడ్డి, అర్చన తెలిపారు. సోమవారం స్థానిక అగస్త్యేశ్వరస్వామి ఆలయంలో సాయిశ్రీ హాస్పిటల్ వారి సహకారంతో అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శివోహం అన్నప్రసాద సేవా సంఘం అధ్యక్షుడు శెట్టిపల్లె రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ తమ కమిటీ సేవలను చూసి హాస్పిటల్ వైద్యులు తమ వంతు సహకారం అందించారన్నారు. కార్యక్రమంలో సేవా సంఘం ఉపాధ్యక్షులు మురుకూటి సూర్యనారాయణరెడ్డి, సభ్యులు విష్ణు నారాయణ, విజయ్‌కుమార్, లింగారెడ్డి, రమణయ్య పాల్గొన్నారు.

పేదల గుండెల్లో వైఎస్ఆర్ పదిలం

రాజన్నకు ఘన నివాళి



పోరుమామిళ్ల ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, నాయకులు



ప్రొద్దుటూరులో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి, వైఎస్సార్‌సీపీ శ్రేణులు



మైదుకూరులో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి, నాయకులు

పోరుమామిళ్ల : పేదల గుండెల్లో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి స్థానం పదిలమని ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి పేర్కొన్నారు. వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా సోమవారం పోరుమామిళ్లలో వైఎస్ఆర్‌సీపీ కార్యాలయం వద్ద వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం ప్రధాన రహదారిపై ఉన్న వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ ముత్యాల ప్రసాద్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కల్లూరి రమణారెడ్డి, వైస్ ఎంపీపీలు సీఎం బాషా, చెన్ను రాజశేఖర్, అప్కాస్ మాజీ డైరెక్టర్ డాక్టర్ కళ్యాణ చక్రవర్తి, సర్పంచులు రవిప్రకాష్‌రెడ్డి, టేకూరు రమణారెడ్డి, ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శులు రాజీవ్‌బాషా, చాపాటి లక్ష్మినారాయణరెడ్డి, వార్డు మెంబర్లు, వివిధ పంచాయతీల నాయకులు పాల్గొన్నారు.

బద్వేలు అర్బన్ : స్థానిక గుంతపల్లె క్రాస్ రోడ్డు, బైపాస్‌రోడ్డు, ఎన్జీవో కాలనీ వద్ద ఉన్న వైఎస్ఆర్ విగ్రహాలకు మున్సిపల్ చైర్మన్ వాకమళ్ల రాజగోపాల్‌రెడ్డి, కుడా మాజీ చైర్మన్ సింగసాని గురుమోహన్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల పరిధిలోని బయనపల్లె వద్ద గల వైఎస్ విగ్రహానికి జెడ్పీటీసీ చిన్నపోలిరెడ్డి, మండల కన్వీనర్ మల్లేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో సర్పంచ్‌లు, ఇన్‌చార్జిలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమాల్లో వైఎస్సార్‌సీపీ మున్సిపాలిటీ అధ్యక్షులు సుందర్‌రామిరెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పోలిరెడ్డి, జిల్లా కార్యదర్శి యద్దారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్లు గోపాలస్వామి, ఆర్.వి.సాయిక్రిష్ణ, మార్కెట్ మాజీ కమిటీ చైర్మన్ పుత్తాశ్రీరాములు, మాజీ వైస్ చైర్మన్ సుబ్బారెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ డాక్టర్ బి.మునెయ్య, నియోజకవర్గ అధికార ప్రతినిధి వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు హసాన్, రామ్మోహన్, వెంకటక్రిష్ణ, శివయ్య, బిజ్జం రమణ, రమేష్ బాబు, అనిల్, నాగేశ్వర్‌రావు, మౌలాలి, చెన్నకృష్ణారెడ్డి, సుబ్బరాజు, వీరనారాయణరెడ్డి, నారాయణరెడ్డి, రెడ్డెయ్య, రఘురామిరెడ్డి, సుబ్బారెడ్డి, చెంచయ్య, శ్రీనివాసులనాయుడు, రామచంద్రారెడ్డి, షఫి, సర్పంచ్‌లు నరసింహ, కుప్పాలరమణ, రవికుమార్‌రెడ్డి, కృష్ణారెడ్డి, అంకిరెడ్డి, రఘురామిరెడ్డి, శ్రీనివాసులరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అట్లూరు : అట్లూరు క్రాస్ రోడ్డు, రెడ్డిపల్లి, కొండూరు, కుంభగిరి క్రాస్ రోడ్లులోని వైఎస్సార్ విగ్రహాలకు పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశుగణాభివృద్ధి సంఘం చైర్మన్ రొండా మాధవరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనరు ముడమాల ప్రభాకర్ రెడ్డి, జిల్లా సంయుక్త కార్యదర్శి అందూరు రామకృష్ణారెడ్డి, మండల నాయకులు పొన్నుఓలు బ్రహ్మానందరెడ్డి, డీలర్ కృష్ణారెడ్డి, రాజారెడ్డి, పెంచల్‌రెడ్డి, సుబ్బరాయుడు, తిరుపాల్‌రెడ్డి, సుబ్బరాయుడు, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బి.కోడూరు : బి.కోడూరులో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షులు ఎస్.రామకృష్ణారెడ్డి, జెడ్పీటీసీ దావీదు, మండల ఉపాధ్యక్షులు చంద్రశేఖర్‌రెడ్డి, సర్పంచ్ మునిరెడ్డిల ఆధ్వర్యంలో, రెడ్డివారిపల్లెలో వైఎస్సార్‌సీపీ నాయకులు రామలక్ష్మిరెడ్డి, రామసుబ్బారెడ్డి, బీమారెడ్డి, వెంకటసుబ్బారెడ్డి ఆధ్వర్యంలో, పెద్దుళ్ళపల్లెలో వైఎస్సార్‌సీపీ నాయకులు సుబ్బిరెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మేకవారిపల్లెలో మాజీ సర్పంచ్ లక్ష్మీనరసారెడ్డి, మండల ఉపాధ్యక్షులు చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో, మున్నెల్లిలో సింగిల్‌విండో అధ్యక్షులు ఓ.ప్రభాకర్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షులు ఓ.మాధవరెడ్డి, ఉపసర్పంచ్ వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో, తుమ్మలపల్లెలో మాజీ సర్పంచ్ శేషారెడ్డి, రామసుబ్బారెడ్డి, నాగిరెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమాల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

కలసపాడు : కలసపాడు మూడు రోడ్ల కూడలిలోని వైఎస్సార్ విగ్రహానికి వైఎస్సార్‌సీపీ నాయకులు అంకన గురివిరెడ్డి, సూదా రామకృష్ణారెడ్డి, సుదర్శన్, నారాయణయాదవ్‌లు పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెల్లపాడు, రాజుపాలెంలో వైఎస్సార్‌సీపీ నాయకులు వైఎస్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు పెద్దిరెడ్డి పురుషోత్తంరెడ్డి, చిత్తా రాజశేఖర్‌రెడ్డి, దేవసాని శ్రీనివాసులరెడ్డి, పులివీరారెడ్డి, కామిసెట్టి సుదర్శన్, షరీఫ్, సింగరయ్య, సురేష్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

కాశినాయన : మండలంలోని నరసాపురంలో వైఎస్ విగ్రహానికి జేసీఎస్ మండల కన్వీనర్ హనుమంతరెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆనంవారిపల్లెలో మండల ఉపాధ్యక్షులు వెంకటసుబ్బయ్య ఆచారితోపాటు స్థానిక నాయకులు వైఎస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీలు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

గోపవరం : మండల వ్యాప్తంగా వైఎస్‌రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి కార్యక్రమాన్ని వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు నిర్వహించారు. వైఎస్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ గోపవరం మల్లికార్జునరెడ్డి, ఎంపీటీసీలు సరస్వతి, నాయకులు హరికృష్ణారెడ్డి, పుల్లయ్య, గుమ్మడి నరసింహులు, సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

తెలుగు వారందరూ వైఎస్‌ను మరువరు

ప్రొద్దుటూరు : దేశంలో ఎక్కడున్నా తెలుగు భాష మాట్లాడేవారందరూ దివంగత ముఖ్యమంత్రి మరిచిపోలేరని మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద రెడ్డి తెలిపారు. వైఎస్ వర్ధంతి సందర్భంగా స్థానిక మైదుకూరు రోడ్డులోని వైఎస్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి, జెడ్పీ ఇన్‌చార్జి చైర్‌పర్సన్ జేష్టాది శారద, ఆప్కాబ్ మాజీ చైర్‌పర్సన్ మల్లెల ఝాన్సీరాణి రాజారాం రెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కల్లూరు నాగేంద్రారెడ్డి, ప్రొద్దుటూరు పట్టణ అధ్యక్షులు కోనేటి సునంద, మండల అధ్యక్షుడు మార్తల ఓబుళరెడ్డి, రాజుపాళెం మండల అధ్యక్షుడు గుద్దేటి రాజారాంరెడ్డి, కౌన్సిలర్లు వంశీధర్‌రెడ్డి, జిలాన్, సత్యం, వరికూటి ఓబుళరెడ్డి, మాజీ కౌన్సిలర్ శౌరి సుభాష్‌రెడ్డి, హౌస్ బిల్డింగ్ సొసైటీ చైర్మన్ ద్వార్శల భాస్కర్‌రెడ్డి, టౌన్‌బ్యాంక్ మాజీ చైర్మన్ యెల్లాల కుమార్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కల్లూరులో..

మండల పరిధి కల్లూరు గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, చర్చి వద్ద ఉన్న వైఎస్సార్ విగ్రహాలకు వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కల్లూరు నాగేంద్రారెడ్డి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. వైఎస్ 15వ వర్ధంతిని పురస్కరించుకుని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద 15 పూల మొక్కలను నాటారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు ఆదిశేషారెడ్డి, సుబ్రహ్మణ్యం, శ్రీధర్‌రెడ్డి, బీసీ యాదవ్, ఓబులేసు పాల్గొన్నారు.

రాజుపాళెం : కొర్రపాడులోని వైఎస్సార్ విగ్రహానికి మార్కెట్ యార్డు మాజీ వైస్ చైర్మన్ దొంతిరెడ్డి సూర్యనారాయణరెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సేవలు చిరస్మరణీయం

మైదుకూరు : దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రజలకు అందించిన సేవలు చిరస్మరణీయమని మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి అన్నారు. మైదుకూరులోని వైఎస్ విగ్రహానికి ఆయన పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ రాష్ట్ర ప్రభుత్వ మాజీ సలహాదారు ఇరగంరెడ్డి తిరుపాల్‌రెడ్డి, ఆర్టీసీ జోనల్ మాజీ చైర్మన్ రెడ్యం వెంకటసుబ్బారెడ్డి, జెడ్పీటీసీ సభ్యులు ముత్యాల రామగోవిందరెడ్డి, ఏవీ సుబ్బారెడ్డి, ఎంపీపీలు కానాల జయచంద్రారెడ్డి, తెలిదేల లక్ష్మయ్య, మాజీ జెడ్పీటీసీ గుడిపాడు బాబు, వైఎస్సార్‌సీపీ నాయకులు కిరణ్మయి, మండల కన్వీనర్ గల్లా నరసింహారెడ్డి, పట్టణాధ్యక్షుడు కేపీ లింగన్న, మున్సిపల్ వైస్ చైర్మన్ మహబూబ్ షరీఫ్, లెక్కల శివప్రసాద్ రెడ్డి, కౌన్సిలర్ వెంకటసుబ్బమ్మ, కోఆప్షన్ సభ్యుడు ఎంఆర్ఎఫ్ సుబ్బయ్య, గోవిందు రవి తదితరులు పాల్గొన్నారు.

చాపాడు : స్థానిక నాలుగు రోడ్ల కూడలిలోని వైఎస్ విగ్రహానికి వైఎస్సార్‌సీపీ నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లక్షుమయ్య, నాయకులు శాంతురాజు, సీవీ సుబ్బారెడ్డి, వెంకట్‌రెడ్డి, గుంగులయ్య, మహేష్‌యాదవ్, జీవీ సుబ్బారెడ్డి, కల్లూరు మాబుహుస్సేన్, జాఫర్, శ్రీకాంత్‌రెడ్డి, గండు రాజు తదితరులు పాల్గొన్నారు. మండల పరిధిలోని పడమర అనంతపురం గ్రామంలో వైఎస్సార్‌సీపీ నాయకులు జయరామిరెడ్డి, సీవీ సుబ్బారెడ్డి స్థానిక నాయకులతో కలసి వైఎస్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

ఖాజీపేట : మండలంలోని సుంకేశుల గ్రామంలో వైఎస్సార్ విగ్రహానికి వైఎస్ఆర్‌సీపీ మండల కన్వీనర్ మురళీమోహన్‌రెడ్డి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం పార్టీ నాయకులతో కలసి వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం నిర్వహించారు. ఈకార్యక్రమంలో మాజీ అగ్రహారం సొసైటీ అధ్యక్షుడు రాఘవరెడ్డి, సిద్ధారెడ్డి, కొండారెడ్డి, కూనవారిపల్లె సర్పంచ్ సుబ్బారెడ్డి తోపాటు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

దువ్వూరు : దువ్వూరులోని మూడు రోడ్ల కూడలిలో ఉన్న వైఎస్సార్ విగ్రహానికి ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ చిరాకి బాషా, దువ్వూరు సర్పంచ్ చెంద్రాయుడు, ఉపసర్పంచ్ కొట్టె మురళి, నాయకులు పీవీ రమణయ్య నాయుడు, మార్లెళ్ల రాజశేఖరరెడ్డి, నరసింహారెడ్డి, చిరాకి గౌస్‌బాష, అందె రమేష్ తదితరులు పాల్గొన్నారు.



రాజుపాళెం మండలం కొర్రపాడులో..



గోపవరంలో..



దువ్వూరులోని మూడు రోడ్ల కూడలిలో..



ఖాజీపేట మండలం సుంకేశుల వృద్ధాశ్రమంలో...



బద్వేలులోని ఎన్‌జీవో కాలనీ వద్ద..



అట్లూరు మండలం కొండూరులో..



మండల కేంద్రమైన బి.కోడూరులో..



కలసపాడు మూడు రోడ్ల కూడలిలో..



కాశినాయన మండలం నరసాపురంలో..



కాశినాయన మండలం ఆనంవారిపల్లెలో..



ప్రొద్దుటూరు మండలం కల్లూరు గ్రామంలో..



చాపాడులోని నాలుగు రోడ్ల కూడలిలో..

ఎర్రచందనం దుంగలు స్వాధీనం

బద్వేలు అర్బన్ : లంకమల అభయారణ్యంలోని లోతువంక బీటులో అక్రమంగా తరలిచేందుకు సిద్ధంగా ఉన్న 5 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నట్లు ఇన్‌చార్జి బద్వేలు ఫారెస్టు రేంజ్ ఆఫీసర్ కె.వెంకటశేషయ్య పేర్కొన్నారు. స్థానిక సిద్ధవటం రోడ్డులోని ఫారెస్టు బంగ్లా ఆవరణలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఇందుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. లంకమల అభయారణ్యంలోని లోతువంక బీటు ప్రాంతంలో ఎర్రచందనం దుంగలు అక్రమ రవాణా చేసేందుకు సిద్ధంగా ఉంచారని డీఎఫ్ఓ సందీప్‌రెడ్డికి వచ్చిన సమాచారం మేరకు లోతువంక బీటు పరిధిలోని సారగొందిపాయ ప్రాంతంలో సిబ్బందితో వెళ్లి దాడులు నిర్వహించినట్లు తెలిపారు. తమిళనాడు రాష్ట్రం తిరువణ్ణామలై జిల్లాకు చెందిన శేఖర్‌వెల్లయాన్, చిత్తూరు జిల్లాకు చెందిన ఎ.ఎస్.రేవంత్‌బాబు దుంగలు తరలిస్తూ పట్టుబడ్డారన్నారు. స్వాధీనం చేసుకున్న దుంగల విలువ సుమారు రూ.29 వేలు ఉంటుందని పేర్కొన్నారు. నిందితులు ఇరువురు కేరళ రాష్ట్రానికి చెందిన అంతర్జాతీయ స్మగ్లర్ నాసర్‌బాయ్ సహకారంతో ఎర్రచందనం అక్రమ రవాణాకు పాల్పడుతున్నట్లు విచారణలో తేలిందన్నారు. ఈ దాడుల్లో ఎఫ్‌బీఓలు సుదర్శనం, రాజేష్‌రెడ్డి, సువర్ణకుమార్, ఏబీఓలు షాజహాన్, సుంకయ్య, ప్రొటెక్షన్ వాచర్లు పాల్గొన్నారు.

అధిక చార్జీలు వసూలు చేస్తే చర్యలు

ప్రొద్దుటూరు క్రైం : వినాయకచవితి పండుగ సందర్భంగా ప్రయాణికుల నుంచి అధిక చార్జీలు వసూలు చేస్తే చర్యలు తప్పవని ఆర్టీఓ మురళీధర్ తెలిపారు. పట్టణంలోని ప్రైవేట్ ట్రావెల్స్ యజమానులతో సోమవారం ఆర్టీఓ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక చవితికి దూర ప్రాంతాల నుంచి సొంతూళ్లకు ప్రజలు వస్తుంటారన్నారు. డిమాండును దృష్టిలో ఉంచుకొని టికెట్ రేట్లు పెంచవద్దని ఆర్టీఓ తెలిపారు. పండుగ ముగిసే వరకు నిత్యం తనిఖీలు చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంవీఐలు నారాయణయాదవ్, రవీంద్రనాయక్, శ్రీనివాసరెడ్డి, ఏఓ కరిముల్లా, ప్రైవేట్ ట్రావెల్స్ యజమానులు పాల్గొన్నారు.

ధరల నియంత్రణలో ప్రభుత్వాలు విఫలం



ఆర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్న సీపీఐ నాయకులు

బద్వేలు అర్బన్ : పెరుగుతున్న ధరలను అదుపు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా విఫలమయ్యాయని సీపీఐ జిల్లా కార్యదర్శి గాలిచంద్ర పేర్కొన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించి ప్రజా పంపిణీ వ్యవస్థను పటిష్టపరచాలని కోరుతూ దేశవ్యాప్త ఆందోళనల్లో భాగంగా సోమవారం స్థానిక ఆర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్, ఏరియా సహాయ కార్యదర్శి పిడుగుమస్తాన్, రూరల్ కార్యదర్శి ఇమ్మానియేల్, ఏరియా కార్యవర్గ సభ్యులు పెంచలయ్య, విజయమ్మ, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఖాదర్‌బాష, బద్వేలు మండల నాయకులు హరికృష్ణ, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం

ప్రొద్దుటూరు కల్చరల్ : స్థానిక పెన్నానగర్‌లో సోమవారం సద్భావన సేవా సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షునిగా పుల్లారెడ్డి, అధ్యక్షునిగా అల్లాబకాష్, ఉపాధ్యక్షులుగా హరినారాయణ, మొగలి చంద్ర, కార్యదర్శిగా లక్ష్మిరెడ్డి, సహాయ కార్యదర్శులుగా గౌస్‌మోహిద్దీన్, పెద్దన్న, ట్రెజరర్‌గా టప్పా మహబూబ్ షరీఫ్ ఎన్నికయ్యారు.

గంజాయి వ్యాపారుల కోసం వేట

ప్రొద్దుటూరు క్రైం : ప్రొద్దుటూరు పోలీసులు గంజాయి వ్యాపారుల కోసం వేట ముమ్మరం చేశారు. పట్టణంలోని పలు ప్రాంతాల్లో గంజాయి సేవిస్తున్న పలువురు యువకులను రూరల్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. యువకుల తల్లిదండ్రులను పిలిపించి సోమవారం కౌన్సెలింగ్ ఇచ్చారు. ఇక మీదట గంజాయి తాగితే కేసులు నమోదు చేస్తామని యువకులు, తల్లిదండ్రులను పోలీసు అధికారులు హెచ్చరించారు. కాగా యువకులు పలువురు గంజాయి వ్యాపారుల పేర్లు చెప్పినట్లు తెలిసింది. వారు ఇచ్చిన సమాచారం ఆధారంగా వ్యాపారుల కోసం పోలీసులు వేట ముమ్మరం చేశారు. ఇటీవల టూ టౌన్ పోలీసులు పెద్ద మొత్తంలో గంజాయిని స్వాధీనం చేసుకొని నలుగురు యువకులను అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. గంజాయి సరఫరా చేసిన యువకుడి కోసం పోలీసులు అన్వేషణ సాగిస్తున్నారు.

రేపు విద్యుత్ అదాలత్

బద్వేలు అర్బన్ : విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం బుధవారం బద్వేలులోని మైదుకూరు రోడ్డులో గల ఏపీఎస్పీడీసీఎల్ సబ్ డివిజన్ కార్యాలయంలో ప్రత్యేక విద్యుత్ అదాలత్ నిర్వహించనున్నట్లు ఏపీఎస్పీడీసీఎల్ డీఈ ఎస్.భరణికృష్ణ తెలిపారు. ఈ అదాలత్‌లో మైదుకూరు డివిజన్ పరిధిలోని మైదుకూరు, దువ్వూరు, వనిపెంట, చాపాడు, ఖాజీపేట, బద్వేలు, గోపవరం, అట్లూరు, బి.మఠం, పోరుమామిళ్ళ, కలసపాడు, బి.కోడూరు, కాశినాయన మండలాల విద్యుత్ వినియోగదారులు తమ సమస్యలపై ఫిర్యాదు చేయవచ్చని పేర్కొన్నారు.


చెప్పేవి నీతులు... చేసేది అవినీతి పనులు



సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ వైస్ చైర్మన్ బంగారు మునిరెడ్డి

ప్రొద్దుటూరు : పెద్దాయన నంద్యాల వరదరాజులరెడ్డి తొలిమారు ఎమ్మెల్యేగా ఎన్నికైనట్లు నీతులు మాట్లాడుతున్నాడని మున్సిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి ఎద్దేవా చేశారు. ఆయన సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రొద్దుటూరులో మట్కా, గుట్కా ఉండకూదని తొలిమారు ఎన్నికైన కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్యరెడ్డి లాగా మాట్లాడితే సరిపోతుందా అని అన్నారు. గతంలో ఇక్కడ మీరు ఉన్నప్పుడు మట్కా, గుట్కా, బెట్టింగ్ కార్యకలాపాలు లేవా అని విమర్శించారు. వరదరాజులరెడ్డి మట్కా, గ్యాంబ్లింగ్ నిర్వాహకుల అండదండలతోనే ప్రొద్దుటూరు రాజకీయాల్లోకి వచ్చిన విషయం పాతతరం నాయకులందరికీ తెలుసునన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రెండు నెలల వరకు ప్రొద్దుటూరులో ఇసుక మాఫియా, మట్కా, గుట్కా, గ్యాంబ్లింగ్ యథావిధిగా జరిగాయని తెలిపారు. మీ సోదరుని కుమారులు కుందూ నదిలో అక్రమంగా ఇసుక వ్యాపారం చేసిన విషయం అందరికీ తెలుసునన్నారు. ఇసుక రవాణాకు రూ.25 లక్షలు పాటపాడిన విషయం మీ నాయకులే చెప్పారన్నారు. తన హయాంలో ఎలాంటి అవినీతి జరగలేదని చెబితే సరిపోతుందా అని ప్రశ్నించారు. డీఏడబ్ల్యూ కళాశాలకు చెందిన భూమిని ఎవరు స్వాధీనం చేసుకున్నారు, ఎవరు అమ్ముకుంటున్నారో అందరికీ తెలిసిందేనన్నారు. కొత్త ఎస్పీ బాధ్యతలు తీసుకున్న తర్వాతే కొంత వరకు ప్రొద్దుటూరులో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట పడిందని, ఇందులో వరదరాజులరెడ్డి ప్రమేయం ఏమి లేదని అన్నారు. సమావేశంలో కౌన్సిలర్ జిలాన్, సత్యం, వైఎస్సార్‌సీపీ నాయకుడు బీఎస్ఆర్, వెంకటేష్ పాల్గొన్నారు.

పెరిగిన వరద నీటి ఉధృతి



వెల్లాల పాత వంతెనపై ప్రవహిస్తున్న నీరు

రాజుపాళెం : నంద్యాల, కర్నూలు జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో కురిసిన వర్షం నీరు రాజోలి ఆనకట్టకు భారీగా వస్తోంది. దీంతో ఆనకట్ట నుంచి కుందూనదిలోకి ఆదివారం 17020 క్యూసెక్కులు నీరు పోతుండగా.. సోమవారం 29991 క్యూసెక్కుల నీరు పోతున్నట్లు కేసీ కెనాల్ అధికారులు తెలిపారు. భారీగా నీరు రావడంతో వెల్లాల సమీపంలోని పాత వంతెనపై నాలుగు అడుగుల మేర ప్రవహిస్తోంది. దీంతో వంతెనపై రాకపోకలను పూర్తిగా నిలిపివేశారు. అలాగే కేసీ ప్రధాన కాలువకు 510, కేసీ చాపాడు కాలువకు 90 క్యూసెక్కుల నీరు పోతోంది. లోతట్టు ప్రాంతాల్లో ఉన్న వరి, పచ్చిగడ్డి నీట మునగడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.

నీటిలోకి దిగొద్దు

కుందూనది పరిధిలోని గ్రామాల్లో వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తోందని, ఆ నీటిలో ఎవరూ దిగవద్దని రాజుపాళెం ఎస్ఐ కత్తి వెంకటరమణ పేర్కొన్నారు. మండలంలోని వెల్లాల వద్ద హైలెవెల్ వంతెన వద్ద కుందూనదిలో ప్రవహిస్తున్న నీటిని ఆయన పరిశీలించారు. ఆయన వెంక పోలీసులు ఉదయ్ భాస్కర్, వేణుగోపాల్ రెడ్డి, బాష ఉన్నారు.